بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 05.06.2020 (Telugu)**

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన అనుచరులు హజ్రత్ సుహైబ్ బిన్ సినాన్ రజి మరియు హజ్రత్ సఅద్ బిన్ రబిఇ రజి గార్ల విశిష్టతల ప్రస్తావన.

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 05. 06.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినషైతా నిర్రజీమ్‌– బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం– అల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్– ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్– ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ– సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:

నేడు నేను మరల బద్రి అనుచరుల గురించి ప్రస్తావింతును. వీరిలో ప్రస్తావించబడనున్న అనుచరుని పేరు హజ్రత్ సుహైబ్ బిన్ సినాన్ రజియల్లాహు తఆలా అన్హు. హజ్రత్ సుహైబ్ తండ్రి పేరు సినాన్ బిన్ మాలిక్, తల్లి పేరు సల్మా బిన్ ఖయిాద్. హజ్రత్ సుహైబ్ మాతృ దేశము మౌసల్.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు వీరి గురించి ఇట్లనిరి. సుహైబ్ అను ఒక బానిస ఉండెను. వారిని రోమ్ నుండి పట్టుకొచ్చిరి. వీరు అబ్దుల్లాహ్ బిన్ జద్‌ఆన్ బానిసగా కొనసాగారు. అతడు వీరికి స్వేచ్ఛను ప్రసాదించెను. వీరు కూడ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిరి. వారి కొరకు వారు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు..

30 మంది తర్వాత హజ్రత్ అమ్మార్, హజ్రత్ సుహైబ్ ఇస్లాం స్వీకరించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరని హజ్రత్ అనస్ ఉల్లేఖించిరి. ఇస్లాంలో ముందడుగు వేసినవారు నలుగురున్నారు. అరబ్‌లో మొదటి వ్యక్తిని నేను, రోములలో మొదటి వ్యక్తి సుహైబ్, పారసీయులలో మొదటి వ్యక్తి సల్మాన్ కాగా ఎబిసీనీయులలో మొదటి వ్యక్తి బిలాల్.

హజ్రత్ సుహైబ్ ప్రస్థానమును గురించి తెల్పుచూ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి. సుహైబ్ ధనవంతులైన వ్యక్తి. వీరు వ్యాపారము చేసేవారు. మక్కాలోని పలుకుబడి గల వ్యక్తులలో వీరు పరిగణింప బడేవారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేసి మదీనాకు చేరుకున్నప్పుడు సుహైబ్ తాను కూడ మదీనాకు వలసపోవాలని భావించిరి. కాని మక్కా ప్రజలు వారిని అడ్డుకొని వారితో మీరు మక్కాలో సంపాదించిన ధనమును మీరు బయటికి ఎలా తీసుకెళ్లగలరు. కావున మేము నిన్ను మక్కా నుండి వెళ్ళనివ్వము అని పట్టుబట్టిరి. అందుకు వారు తమ ధనము మొత్తం మక్కా వారికి అప్పగించి ఒట్టి చేతులతో మదీనాకు చేరుకొన్నారు. అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొన్నారు. వారు సల్లం ఇట్లనిరి. సుహైబ్! నీ వ్యాపారము గత వ్యాపారములన్నిటి కంటే లాభసాటిగా వున్నది. అనగా గతములో నువ్వు వస్తువులకు బదులు నగదు పొందేవాడివి. కాని ఇప్పుడు నగదుకు బదులు నువ్వు విశ్వాసము పొందావు.

హజ్రత్ సుహైబ్ మక్కా నుండి మదీనాకు వలసపోయినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరియు హజ్రత్ హారిస్ బిన్ సిమకు మధ్య సోదర బంధము ఏర్పాటు చేసిరి. హజ్రత్ సుహైబ్

బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు.

హ(జ్రత్ సుహైబ్ ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న ప్రతి ఉద్యమములో నేను పాల్గొన్నాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకొన్న ప్రతి బైఅత్ ప్రతిజ్ఞలో నేను పాల్గొన్నాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం పంపించిన ప్రతి యుద్ధములో నేను పాల్గొన్నాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న ప్రతి యుద్ధములో నేను పాల్గొన్నాను. నేను వారికి కుడి లేదా ఎడమ వైపు వుండేవానిని. ముందటి నుండి ప్రజలు ప్రమాదమును భావించినప్పుడు నేను ప్రజల ముందు వుండేవాడిని. వెనుక నుండి ప్రజలు ప్రమాదమును భావించినప్పుడు నేను ప్రజల వెనుక వుండేవాడిని. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాకు శత్రువుల మధ్య వుండే పరిస్థితిని నేనెన్నడు రానివ్వలేదు. ఇదే పరిస్థితిలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిరి. హ(జ్రత్ సుహైబ్ వృద్ధాప్యములో ప్రజలను ప్రోగు చేసి ఎంతో ఆనందముగా తమ యుద్ధ ఘనకార్యముల ఆసక్తికర సంఘటనలను వినిపించేవారు.

హ(జ్రత్ సుహైబ్‌ను హ(జ్రత్ ఉమర్ చాలా ప్రేమించేవారు. వారి గురించి చాలా గొప్పగా భావించేవారు. హ(జ్రత్ ఉమర్ గాయపడ్డప్పుడు వారిట్లు మరణ వాంగ్మూలమిచ్చిరి. నా అంత్యక్రియ ప్రార్థన సుహైబ్ చదివించును. సలహా సమితి సభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చి ఖలీఫాను ఎన్నుకునేంత వరకు మూడు రోజుల వరకు ముస్లిములకు నమాజ్ చదివింతురు.

హ(జ్రత్ సుహైబ్ హి(జ్రి 38వ సంవత్సరంలో షవ్వాల్ నెలలో మృతి చెందారు. మరికొందరి అభిప్రాయము మేరకు హి(జ్రి 39వ సంవత్సరంలో మృతి చెందినారు. మరణించినప్పుడు హ(జ్రత్ సుహైబ్ వయసు 73 సంవత్సరములుండెను. మరికొందరి అభిప్రాయము ప్రకారము 70 సంవత్సరములుండెను. వీరు మదీనాలో సమాధి చేయబడ్డారు.

హుజూర్ ఇలా తెల్పినారు: ప్రస్తావించబడుతున్న అనుచరుడి పేరు హ(జ్రత్ సఅద్ బిన్ రబిఇ. హ(జ్రత్ సఅద్ బిన్ రబిఇ అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ వంశపు బనూ హారిస్ కుటుంబానికి చెందినవారు. వారి తండ్రి పేరు రబిఇ బిన్ అమ్రూ కాగా, తల్లి పేరు హుజైల బిన్త్ హంబా. హ(జ్రత్ సఅద్ బిన్ రబిఇ మూర్ఖత్వపు కాలంలోనే చదవడం, వ్రాయడం నేర్చుకున్నారు. హ(జ్రత్ సఅద్ మొదటి బైఅత్ అక్బా మరియు రెండవ అక్బాలో కూడ పాల్గొన్నారు.

హ(జ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు కూడ ఈ ఘటణను తమదైన శైలిలో ఈ విధముగా వివరించారు. ఉహద్ యుద్ధములో ఒక సంఘటణ జరిగింది. యుద్ధము తరువాత ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ(జ్రత్ ఉబైబిన్ కఅబ్‌ను గాయపడిన వారిని చూసి రమ్మని పంపించారు. వారు అలా గాయపడిన వారిని అన్వేషిస్తూ చివరికి హ(జ్రత్ సఅద్ బిన్ రబిఇ వద్దకు చేరుకున్నారు. అప్పటికే వారు చాలా తీవ్రమైన గాయాలపాలై, కొన ఊపిరితో ఉన్నారు. వారు హ(జ్రత్ సఅద్‌తో మీరు మీ అనుచరులకు లేదా మీ కుటుంబ సభ్యులకు ఏదైన సందేశాన్ని ఇవ్వాలనుకున్నచో నాకు ఇవ్వండి నేను అందిస్తాను అని తెలిపెను. హ(జ్రత్ సఅద్ చిరునవ్వు చిందిస్తూ ఇలా తెల్పినారు. ఎవరైన ముసల్మానులు ఇటువైపు వచ్చినచో సందేశము ఇవ్వాలనే నేను ఎదురు చూస్తున్నాను. నా సందేశాన్ని తప్పకుండా చేరవేయుదునని నీవు నా చేతిలో చెయ్యి వేసి వాగ్దానం చేయుము. ఆ తరువాత వారు ఈ సందేశాన్ని ఇచ్చారు. నా ప్రియమైన మిత్రుడా!. ముసల్మానులకు నా సలాంలు తెలుపగలరు. నా జాతి వారికి, నా బంధువులకు ఈ విధముగా తెలుపగలవు. మన మధ్యలో ఉన్నటు వంటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా యొక్క ఒక గొప్ప న్యాసము. మేము మా ప్రాణాలను అర్పించి ఆ న్యాసమును కాపాడుతూ వచ్చాము. ఇక మేము వెళ్ళిపోవుచున్నాము. ఇక మేము వెళుృచున్నాము, ఈ ప్రపంచమును వదిలి వెళ్ళిపోవుచున్నాము. కావున ఈ న్యాసమును రక్షించుకోవలసిన బాధ్యత ఇక మీకు అప్పగించుతున్నాము. పొరపాటున కూడ మీరు ఈ న్యాసపు రక్షణలో ఎలాంటి బలహీనతను చూపకూడదు. హ(జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హ్ ఈ సంఘటణను వివరించిన తరువాత

మరల ఇలా తెల్పినారు. చూడండి! ఇలాంటి సమయంలో మానవుడు ఇక తాను మరణిస్తున్నాననే ఆలోచన మనస్సుకు తట్టగానే నా భార్య ఎలా ఉంటుంది?, నా పిల్లలను ఎవరు చూసుకుంటారు? అని ఆలోచించును. కాని ఈ అనుచరుడు మాత్రం ఇటువంటి ఏ సందేశమును ఇవ్వలేదు. కేవలం మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడు క్రమమంలో ప్రాణాలు వదిలి వేస్తున్నాము. కావున మీరు కూడ ఈ మార్గంలోనే మమ్ము అనుసరించండి అని మాత్రమే తెలిపెను. అన్నిటి కంటే ముఖ్యమైన పని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుకోవడం. మరల ఇలా వ్రాసారు: వారిలో ఈ విశ్వాసపు బలమే గలదు. ఆ బలం ద్వారానే వారు ప్రపంచాన్ని తల క్రిందులుగా మార్చారు. ఖైసర్, క్రిస్రాల సింహాసనాలనే తిరగ వేశారు.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా తెల్పినారు: హజ్రత్ సఅద్ బిన్ రబిఇ గారి భార్య తన ఇద్దరు కుమార్తెలను తన వెంట పెట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఈ విధముగా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! ఈ ఇద్దరు సఅద్ బిన్ రబిఇ కుమార్తెలు. వారు మీతో పాటు యుద్ధం చేస్తూ ఉహద్ యుద్ధంలో అమరులైనారు. వీరి పిన్నానలు వీరి ఇద్దరి సంపదను కూడ తీసుకున్నారు. అనగా హజ్రత్ సఅద్ ఆస్తిని వారి తమ్ముళ్ళు తీసుకున్నారు. వారి పిల్లలకు ఏమియు వదలలేదు. ఈ ఇద్దరి కోసం వారు ఆస్తిని వదలలేదు. వీరి వద్ద ఆస్తి లేకున్నచో వీరికి ఎన్నటికి వివాహం జరుగదు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయంలో అల్లాహ్ తాలా తీర్మాణం చేయును అని తెల్పినారు. ఆ తరువాత వారసత్వంను గూర్చిన ఆదేశాలు అవతరించాయి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇద్దరు పిన్నానలను పిలిపించి "సఅద్ వదిలి వెళ్ళిన ఆస్తిలో నుండి సఅద్ కుమార్తెలకు 1/3 వంతు ఆస్తిని ఇవ్వండి, వారి తల్లికి 1/8 వంతు ఆస్తిని ఇవ్వండి. మిగిలిన ఆస్తి మీకు చెందుతుంది." అని ఆదేశించారు.

ఆ తరువాత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఒక అనుబంధమును వ్రాసారు: అందులో వారు ఈ విధముగా పేర్కొన్నారు: ప్రపంచ చరిత్రను చూసినచో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు గాని లేక హుజూర్ (స) తరువాత గాని హుజూర్ (స) వలే మహిళల హక్కులను ఇంతగా కాపాడిన వారు ఎవరు కూడ కనిపించలేదు. ఈ క్రమంలోనే ఆస్తి పంపకాలలో, వివాహ సంబంధాలలో, భార్య భర్తల వైవాహిక జీవితంలో, విడాకుల విషయంలో, తమ స్వీయ ఆస్తులను ఏర్పర్చుకొను విషయంలో, తమ స్వీయ ఆస్తులను అనుభవించు విషయంలో, విద్యాభ్యాసంలో, పిల్లలను కనడం, వారి పెంపక విషయంలో, జాతిపరమైన, మత పరమైన అంశాలలో భాగసామ్యం కావడం వంటివి. వ్యక్తి గత స్వాతంత్ర విషయంలో, ధార్మిక హక్కులు, బాధ్యతల విషయంలో, ఒక విధముగా చెప్పదలచినచో ధార్మిక మరియు ప్రాంచిక విషయాలలో మహిళలు అడుగు పెట్టుటకు అనువైన అన్ని రంగాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలకు హక్కులు కల్పించడమే కాకుండా ఆయా హక్కులను కాపాడడం ఒక పవిత్ర న్యాసముగా, బాధ్యతగా పేర్కొనడం జరిగింది. ఈ కారణం చేతనే అరబ్ మహిళలు హుజూర్ (స) అవతరణను తమ మోక్షమునకు మార్గముగా భావించసాగెను. నిశ్చయముగా వారి ఈ ప్రియమైన వాక్యము ఒక గొప్ప సత్యతకు నిదర్శనమని చెప్పవచ్చును. "అనగా ప్రపంచ వస్తువులలో నా స్వభావమునకు అనువైన వస్తువులు, అభిమానం ఉన్నచో అవి మహిళలు మరియు సువాసనలు. కాని నా కన్నుల చల్లదనం మాత్రం నమాజ్ అనగా దైవారాధనలోనే కల్పించబడింది.".

ప్రపంచం ఈ సత్యాన్ని గ్రహించునట్లు, మలినము నుండి, విపత్తుల నుండి రక్షింపబడునట్లు అల్లాహ్ చూడుగాకా!, మన మహిళలు కూడ ఈ సత్యాన్ని అర్థం చేసుకొనుగాకా!, కొన్ని సందర్భాలలో స్వతంత్రము కోసం ప్రపంచంను అనుసరిస్తుంటారు. ఇస్లాం మహిళలకు కల్పించినటు వంటి స్థానమును అర్థం చేసుకొనుగాకా!, ఎందుకనగా ఆ హక్కులను మరే ఇతర ధర్మముగాని, లేదా పేరుగాంచిన మహిళ మండలీలు గాని కల్పించలేదు. ఎలాంటి విప్లవ సంఘాలు కూడ కల్పించలేదు. ఇస్లాం బోధనల అనుసారం అల్లాహ్ తాలా పురుషులకు మహిళ హక్కులను చెల్లించు భాగ్యమును ప్రసాదించుగాకా!, తద్వారా ఈ సమాజం శాంతియుతముగా మారునుగాకా!.

ప్రపంచములో నెలకొన్న అల్లజడు లన్నింటిని అల్లాహ్ తాలా దూరం చేయుగాకా!. ప్రభుత్వాలు ప్రజల న్యాయబద్ధమైన హక్కులను చెల్లించుగాకా!, ప్రజలు కూడ న్యాయబద్ధముగానే తమ హక్కులను ప్రభుత్వాలనుండి ఆశించువారు అవుదురు గాకా!.

అదే విధముగా పాకిస్తాన్ ప్రభుత్వం కూడ ఆలోచించాలి. కేవలం ముల్లాల భయంతో అహ్మదీయులపై నేడు జరుగుతున్న దౌర్జన్యాలను, కఠినత్వాలను ఆపివేయాలి. న్యాయబద్ధముగా పరిపాలన కొనసాగించాలి. గత చరిత్ర నుండి గుణపాఠంను నేర్చుకోవాలి. అహ్మదియ్య అంశంను తీసుకొని, లేదా అహ్మదియ్యత్‌ను ఆధారము చేసుకొని లేదా వారిపై దౌర్జన్యము చేసినప్పటికి గతంలో ప్రభుత్వాలు స్థిరముగా కొనసాగలేదు. ఇక ముందుకూడ ఏ ప్రభుత్వం స్థిరముగా కొనసాగదు కూడ. అందుకే ఈ అంశంను ఆధారము చేసుకొని ఎక్కువ కాలం పరిపాలన చేయాలనుకోవడం కూడ అవివేకమే. హాఁ ఆ దౌర్జన్యాల వలన ప్రపంచములో అహ్మదియ్యత్ గతంలో కన్న ఎక్కువ అభివృద్ధిని సాధించినది. ఇకపై కూడ అభివృద్ధిని సాధిస్తుంది. ఇన్షాఅల్లాహ్!. ఇది దైవ కార్యము. దీనిని ఎవరు అడ్డుకోలేరు. మొత్తానికి అల్లాహ్ తాలా అన్ని చోట్ల దౌర్జన్యాలను, అలజడులను, అశాంతిని దూరం చేయాలని మనం దుఆలు చేయాలి. నేడు వ్యాప్తిస్తున్న వైరస్ నుండి జబ్బు నుండి కూడ మానవుడు గుణపాఠమును నేర్చుకొని తమ స్థితిగతులలో మార్పులను తెచ్చుకోవాలి. అహ్మదీయులమైన మనం గతంలో కన్న ఎక్కువగా దేవుని ప్రార్థనల హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలి. తద్వారా మనం అధికముగా అల్లాహ్ తాలా ప్రేమను పొందువారలము కాగలము. ఆపై మన కన్నుల ముందే అభివృద్ధి చెందడంను మనం చూడవచ్చును.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్‌ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |